




అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 26వ డివిజన్ పరిధిలోని సిపిఎం శాఖ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ సుఖదేవ్ రాజ్ గురు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం అయ్యప్ప గుడి ,ఆటో స్టాండు, డ్రైవర్స్ కాలనీ ,ఉడ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రూరల్ కమిటీ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్, రూరల్ సెక్రటేరియట్ సభ్యులు కొండ ప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గోను చైతన్య, సిపిఎం పార్టీ 26 డివిజన్ శాఖ కార్యదర్శి ఎస్ కె కాలేశా, పార్టీ సభ్యులు చాన్ బాషా ,శేషయ్య ,నాని ,శివ ,వెంకటేశ్వర్లు ,కష్ణ, ఏ వెంకటేశ్వర్లు ,శంకర్ ,కష్ణారెడ్డి ఉన్నారు.



భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఓటరు సహాయ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్



చెక్‌పోస్టు వద్ద పోలీసులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-కందుకూరు : భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో ఓటరు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఈ విషయమై సెక్టోరల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఉలవపాడు మండలం కరేడు గ్రామంలోని పాతాళం వెంకట సుబ్బయ్య శ్రేష్టి జడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి విద్యాధరితో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లందరూ ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పక్కాగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే చేపడుతున్నట్లు చెప్పారు. ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశంలో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సహాయక కేంద్రం ద్వారా ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకుని, ఆ పోలింగ్ కేంద్రానికి సులువుగా వెళ్లి ఓటు వేసుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. దీంతో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగు తుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై దష్టిసారించామని, వేసవికాలం దష్ట్యా ఎండ, వడగాలుల నుంచి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా టెంట్లు ఏర్పాటు చేయడం, తాగునీరు అందుబాటులో ఉంచడం వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో వికలాంగుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ర్యాంపుల ఏర్పాటు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై సెక్టోరల్ అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలని, అని ఏర్పాట్లు ముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు.

పోలీస్ చెక్ పోస్టు తనిఖీ

ఉలవపాడు సమీపంలోని జాతీయ రహదారి వద్ద ఏర్పాటుచేసిన పోలీసు చెక్‌పోస్ట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం, ఇతర సామగ్రి తరలించే వాహనాలపై నిఘా ఉంచి సీజ్ చేయాలని సూచించారు.

కంట్రోల్ రూమ్ పరిశీలన

2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. సి విజిల్, 1950 కాల్ సెంటర్లకు వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీసి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. సింగిల్ విండో పర్మిషన్ సెల్ ను సందర్శించి పలు అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. అకౌంటింగ్ కి, వీడియో వ్యూవింగ్ టీం పని తీరును పరిశీలించి, అన్ని రికార్డులను పక్కాగా నిర్వహిం చాలని సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి విద్యాధరి, తహశీల్దార్ ప్రేమ్ చంద్రారెడ్డి, సెక్టోరల్ అధికారి పివి రమణయ్య, బి ఎల్ వో లు ఉన్నారు.



కంట్రోల్ రూమును పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

పోరాట యోధుడు గుంటూరు బాపనయ్య

వర్ధంతి కార్యక్రమంలో వక్తలు



గుంటూరు బాపనయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి -నెల్లూరు :వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరు, మాజీ శాసన సభ్యులు, గుంటూరు బాపనయ్య పోరాట యోధుడు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు. గుంటూరు బాపనయ్య 45వ వర్ధంతి కార్యక్రమం నగరంలోని డాక్టర్ రామచంద్రా రెడ్డి భవన్‌లో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు బాపనయ్యయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, వెట్టిచాకిరీ నుంచి విముక్తి కోసం, జమిందారీ వ్యవస్థ నిర్మూలనకు విరోచితంగా పోరాటం చేసిన గుంటూరు బాపనయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కమ్యూనిస్టు అభ్యుదయ భావాల వైపు ఆకర్షితులై చిన్నతనం నుంచే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఉద్యమాలను నిర్వహించి చల్లపల్లి జమిందారీ వ్యవస్థపై నిరాటకంగా పోరాటాలు చేసిన మహెూన్నత వ్యక్తి గుంటూరు బాపనయ్య అన్నారు. దళితులకు, బలహీన వర్గాల ప్రజలకు భూములు పంపిణీ చేసిన చరిత్ర కలిగిన వారన్నారు. జీవితంలో చివరి వరకు పేద ప్రజల శ్రేయస్సు కోసం పరితపించిన మహెూన్నత వ్యక్తి అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జొన్నలగడ్డ వెంకమరాజు, ఎం.పుల్లయ్య, గడ్డం అంకయ్య, శ్రీనివాసులు, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి జి శేషయ్య, నాయకులు విజయకుమార్, 15వ డివిజన్ సిపిఎం నాయకులు నగేష్ తదితరులు ఉన్నారు.

మహిళ దారుణ హత్య

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలో మహిళ దారుణ హత్యకు గురైంది. కందుకూరు గాయత్రి నగర్‌కు చెందిన చిమటా వనజాక్షి (27) సోమవారం ఇంట్లో హత్యకు గురైనట్లు గుర్తించారు. వనజాక్షి గాయత్రి నగర్‌లో నివాసం ఉంటుంది. వనజాక్షి ఇంటి తలుపులు వేసి ఉండగా ఆమె బయటకు రాకపోవడంతో తండ్రి వెళ్లి చూశాడు. ఆమె కింద పడి ఉండడంతో పరిశీలించగా తలపై బలమైన గాయం తగిలింవుంది. సమాచారం పోలీసులకు అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వనజాక్షి మృతదేహాన్ని పరిశీలించారు. వనజాక్షి భర్త చిమటా శివకృష్ణ హత్యకు పాల్పడి ఉంటారని అను మానిస్తున్నారు. వనజాక్షిపై శివకృష్ణకు అనుమానం ఉండడం వల్లనే ఈ హత్యకు పాల్పడ్డారనే చర్చ జరుగుతోంది. కందుకూరు సిఐ నఫీజ్ బాషా పట్టణ ఎస్ఐ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



హత్యకు గురైన మహిళ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

టైలర్స్ యూనియన్
నూతన కమిటీ ఎన్నిక



మహబూబ్ బాషా (ప్రెసిడెంట్)

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ టైలర్స్ యూనియన్ ప్రెసిడెంట్‌గా షేక్ మహబూబ్ బాషా ఎన్నికయ్యారు. సోమవారం పట్టణ టైలర్స్ యూనియన్ సమావేశం జరిగింది. నూతన కమిటీ ప్రెసిడెంట్‌గా షేక్ మహబూబ్ బాషా, సెక్రటరీగా షేక్ సుల్తాన్ భాష, కోశాధికారిగా మహబూబ్ బాషా, వైస్ ప్రెసిడెంట్ గా రియాజ్ ,జాయింట్ సెక్రటరీగా ఖాదర్బాషా ఎన్నికయ్యారు. నూతన ప్రెసిడెంట్ మహబూబ్ బాషా మాట్లాడుతూ టైలర్లకి ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారానికి తాను చర్యలు తీసుకుంటానని హమి ఇచ్చారు. ఈ సమావేశానికి పట్టణంలోని 70 మంది టైలర్లు హాజరయ్యారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : పేదలకు సేవ చేస్తే అంతా మంచి జరుగుతుందని ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు పేర్కొన్నారు. పట్టణంలో విప్పగుంట రోడ్డులో వ్యవసాయ మార్కెట్ పక్కన ఉన్న పేదలకు తహశీల్దార్ ఉయ్యాల పుల్లారావు సహకారంతో పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. సేవా దృక్పథం కలిగి ఉండాలన్నారు. తహశీల్దార్ సోదరుడు ఉపాధ్యాయులు ఉయ్యాల కిరణ్, పత్తి చరణ్, సుబ్బు స్వా మి, చక్కా చంద్రశేఖర్ గుప్తా, చక్క చైతన్య గుప్తా ఉన్నారు.



వేమిరెడ్డి, ఇంటూరిలను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-కందుకూరు :టిడిపి కూటమి ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావుతో కందుకూరు పట్టణ ఆర్యవైశ్యులు 24న ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆర్యవైశ్యులు ఇద్దరు అభ్యర్థులను ఘనంగా సత్కరించారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు భక్తితోపాటు మంచి మనసున్న వ్యక్తులని తెలిపారు. ఏ పనైనా అంకితభావంతో, చక్కగా నిర్వర్తిస్తారని కొనియాడారు. కందు కూరులో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని సూచించారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులతో తనకు ఎప్పటినుంచో సత్సంబం ధాలు ఉన్నాయన్నారు. రాబోయే ప్రభుత్వంలో రాజకీయపరంగా అన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మాలకొండ దగ్గర ఆర్యవైశ్య సత్రం ఏర్పాటు చేస్తామన్నారు. తొలుత పెద్ద బజారులోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సోదరులు నేతలకు గజమాలతో స్వాగతం పలికి అభిమానాన్ని చూపించారు. టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దూండి రాకేష్ ఉన్నారు.

'ప్రకాశం' అటానమస్ ఫలితాలు విడుదల : కంచర్ల



మాట్లాడుతున్న కంచర్ల రామయ్య

ప్రజాశక్తి-కందుకూరు

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ అటానమస్ తొలి ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఫస్ట్ ఇయర్ తొలి సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరిలో 14 నుంచి నెలాఖరు వరకు జరిగాయి. ఇతర కాలేజీ నుంచి వచ్చిన ప్రొఫెసర్లు పరీక్ష పత్రాలను మార్చి 3, 4, 5వ తేదీల్లో దిద్ది ఫలితాలను సబ్జెక్టుల వారీగా ఇచ్చారు. ఆ ఫలితాలను సమీక్షించి యూనివర్సిటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామ్స్(సిఇ) ఎన్.రామక్రిష్ణయ్యకు ప్రకాశం సీ.ఈ డాక్టర్ దస్తగిరి నివేదిక సమర్పించారు. ఆ నివేదికతో పాటు ఆన్ లైన్ కొన్ని సబ్జెక్టుల పరీక్ష పత్రాలను కూడా జెయన్‌టియు సిఇ రామక్రిష్ణయ్య పరిశీలించి క్లియరెన్స్ ఇచ్చారని ప్రకాశం అటానమస్ చీఫ్ సూపర్ డెంట్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్ వెల్లడించారు. అన్ని బ్రాంచీల పై 42.47 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, సిఎస్ఇ అత్యధికంగా 50శాతం ఉత్తీర్ణత సాధించారు. యాజమాన్య ప్రతినిధిగా టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె కె.విజయ శ్రీనివాస్, అన్ని విభాగాల హెచ్.ఓ.డి లు ఆయా ఫలితాలు సమీక్షించి నేడే విడుదల చేయాలని తీసుకున్న నిర్ణయం మేరకు సోమవారం సాయంత్రం సెక్రటరీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఫలితాలు విడుదల చేశారు. డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ అధ్యాపకులు, ఎగ్జామ్స్ సెల్ నిర్వహకులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. చిన్న తప్పిదం కూడా కొండంత అయ్యే ప్రమాదముందన్నారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ ఫస్ట్ సెమిస్టర్ ఎగ్జామ్స్ నిర్విఘ్నంగా విజయవంతంగా పూర్తి చేసిన ఎగ్జామ్స్ సెల్ ను అభినందనలు తెలిపారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఇంటూరి

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని తెట్టు గ్రామంలో మండే శేషగిరిరావు, పద్మావతి కుమారుడు నాగసాయి సూరజ్, మాధవి లక్ష్మి వివాహం సోమవారం జరిగింది. సోమవారం వారి స్వగహంలో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమానికి హజరై నూతన వధూవరులను కందు కూరు నియోజకవర్గం టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దసాని శ్రీనివాసులు, చిత్తూరి మల్లికార్జున, ఉమ్మడి ప్రోలు కోటేశ్వరరావు, మద్దసాని కృష్ణ, చెన్నారెడ్డి మహేష్ గద్దగుంట రామకష్ణ కుర్ర సూర్యనారాయణ మేకపోతుల మాలకొండయ్య, షేక్ బాబు, షేక్ సున్నా, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, ధారా వెంకట్రావు, తలకాయల శేషయ్య, సయ్యద్ సుభాని, షేక్ సుల్తాన్ బాషా ఉన్నారు.

ఘనంగా పొంగళ్లు

ప్రజాశక్తి - లింగసముద్రం :లింగసముద్రంలోని అర్ధాకుల వారి ఆధ్వర్యంలో జరుగు తున్న అంకమ్మ తల్లి పొంగళ్ల కార్యక్రమం జరిగింది. కందుకూరు కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పాల్గొని అంకమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి అంకమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం లింగసముద్రంలోని సూరపు రెడ్డి సుబ్బారెడ్డి ఇంటికి వెళ్లి ఇంటూరి నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. నాగేశ్వరరావును సుబ్బారెడ్డి సాదరంగా ఇంటికి ఆహ్వానించి దుశాల్వాతో సన్మానించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. దీంతో సుబ్బారెడ్డి ఆయన కుటుంబ సభ్యులు సానుకూలంగా స్పందించారు. మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, టిడిపి నాయకులు గనకనపల్లి బాల నారాయణ, అర్ధాకులు వెంకటేశ్వర్లు (బాబు), జంపాల కష్ణయ్య, జంపాల శివ,గొల్లపల్లి వెంకటేశ్వర్లు, అర్ధాకుల చిన్న సత్యం,బొజ్జ శ్రీను,మద్దెల రామారావు ఉన్నారు.



ఇంటూరిని సన్మానిస్తున్న దృశ్యం

కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - ఉలవపాడు : ఉలవపాడులో బస్టాండ్ సెంటర్ రామ బ్రహ్మం కాంప్లెక్స్ లో సోమవారం మండల వైసిపి కార్యాలయాన్ని మండల నాయ కులు ప్రారంభించారు. మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, జెడ్పిటిసి సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని 6 వ వార్డు విక్కిరాలపేట రోడ్డులో, కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య శంఖారావం కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. స్థానిక మహిళలు, నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ముస్లిముల అభివృద్ధి, సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు అమలు చేసిన పథకాల గురించి సౌజన్య వివరించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ బాషా స్థానిక మహిళలు తహరా బేగం, షాహిదా, మహబ్జాని, శంషాద్, స్థానిక నాయ కులు రూబీ, ఫిరోజ్, బాబు, దావూద్ సలీం, మియా, గౌస్, సమద్, హుస్సేన్, హసన్, పట్టణ మహిళా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, హరిబాబు ఉన్నారు.



ఘనంగా హోలీ వేడుకలు



నెల్లూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని విఆర్ లా కళాశాల ఆవరణంలో విద్యార్థులు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యాయ విద్యార్థులు మాట్లాడుతూ ఎందరో పేదలకు సమాజానికి న్యాయం చేస్తున్నటువంటి న్యాయ విద్యను అభ్యసించడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. తమలో వీలైనంత మందికి రానున్న రోజుల్లో అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయడమే కాకుండా న్యాయవ్యవస్థ గర్వపడే విధంగా నడుచు కుంటామన్నారు. విఆర్ లా కాలేజ్ చరిత్రలో మొదటిసారిగా ఈరోజు హెూలీ నిర్వహించడం తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ సంప్రదాయాన్ని ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగిస్తామన్నారు. హోలీ సంబరాల్లో భాగంగా అనేకమంది విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. రంగులతో పాటలతో హెూలీ రోజుని రంగుల మయంగా మార్చి ఆహ్లా దకరమైన వాతావరణం సృష్టించారు. ఈ కార్యక్రమాన్ని వి అర్ లా స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ నిర్వహించినందుకు వారికి విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కందుకూరు : పట్టణంలోని బి.అర్.ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్లో సోమవారం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు రంగు నీళ్ళు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ సరదాగా, ఆనందంగా గడిపారు. విద్యా సంస్థల చైర్మన్ వున్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి. నరేంద్రబాబు,తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



కందుకూరులో..



మాట్లాడుతున్న కాకాణి పూజిత

పొదలకూరులో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -పొదలకూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత పేర్కొన్నారు. పొదలకూరులోని కాకాణి రమణారెడ్డి నగర్ లో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆమె మాట్లాడుతూ జగనన్న మాకు తోడు ఉండగా ఎలాంటి కష్టం లేదని, ప్రతి ఇంట్లో చెబుతున్నారని తెలిపారు.రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ కోనం. బ్రహ్మయ్య, పొదలకూరు జడ్పిటిసి తెనాలి నిర్మల, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ లు వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మండల నాయకులు ఎం, శేఖర్, సోమా భాస్కర్, షేక్. అంజాద్ ఉన్నారు.

వేమిరెడ్డి దంపతులకు స్వాగతం



ప్రజాశక్తి-కోవూరు

పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం విజయవంత మైంది. ముందుగా కోవూరు టీడీపీ నేతలు, కార్యకర్తలు వేమిరెడ్డి దంపతులకు భారీ స్వాగతం పలికారు. టిడిపి-జనసేన-బిజెపి నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డిలతోపాటు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. దాంతో ఈ కార్యక్రమం భారీ సక్సెస్ అయింది. అందరూ ఏకతాటిపైకి వచ్చి.అటు ఎంపిగా ప్రభాకర్‌రెడ్డిని, ఇటు కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ముక్త కంఠంతో నినదించారు. కార్యక్రమంలో వాకాటి నారాయణరెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్ల రెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పసుపులేటి' పార్టీలో చేరికలు



ప్రజాశక్తి-కావలి : స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ వద్ద చేరికలు విస్తృతంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు వివిధ వార్డులకు చెందిన నేతలు, కార్యకర్తలు పసుపులేటి చెంతకు చేరుతున్నారు. కావలి పట్టణంతోపాటు రూరల్‌లోని పలు గ్రామాలకు చెందిన ముఖ్య నేతలు, అనుచరులు స్వచ్ఛందంగా వచ్చి పసుపులేటి పార్టీలో చేరి మద్దతు ప్రకటిస్తున్నారు. తాజాగా సోమవారం కావలి పట్టణంలోని పదవ వార్డుకు చెందిన జనసేన, వైసిపి నేతలు బొట్టు మాల్యాద్రి, గుర్రం వంశీధర్ గుప్తా తదితరులు వారి బృందంతో కలిసి పసుపులేటికి మద్దతు తెలిపారు. అలానే చెలంచర్ల పంచాయతీకి చెందిన టిడిపి నేతలు తాళ్లూరి శోభన్ బాబు, అల్లు మల్లికార్జున చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మద్దతు తెలిపిన నేతలు మాట్లాడుతూ సాధారణంగా నాయకులు ఎన్నికల్లో గెలిచాక నియోజక వర్గానికి ఏదో ఒకటి చేస్తామని ప్రకటిస్తారని, కానీ పదేళ్లుగా నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత సామాజిక సేవా కార్యక్రమాలు, అభివృద్ధి చేసి వచ్చిన ఏకైక నేత పసుపులేటి సుధాకర్ అని కొనియాడారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలు తమను ఎంతగానో ఆకర్షించాయని తెలిపారు. ఖచ్చితంగా ఎన్నికల్లో పసుపులేటి సుధాకర్‌ను గెలిపించుకు తీరుతామని వెల్లడించారు.

రంజాన్ వేడుకలు



ప్రజాశక్తి-మర్రిపాడు : రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కృష్ణాపురం బిసి కాలనీలోని మసీదులో ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నిర్వహించిన ప్రత్యేక దువా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని తెలియజేశారు. సర్వమానవాళికి అల్లా రక్షణ, కరుణ పొందాలనే లక్ష్యంతో రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని, ప్రతిఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత దానధర్మాలు చేస్తారని, సేవా దృక్పథంతో, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంటుందని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకోం..

ప్రజాశక్తి-ఉదయగిరి : కార్యకర్తలను ఇబ్బంది పెట్టే ఏ ఒక్కరిని వదలబోమని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. సోమవారం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకసారి అవకాశం ఇవ్వండి ఉమ్మడి పార్టీ అభ్యర్థిగా ప్రజలకు చిరకాలం గుర్తుండేలా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన కార్యకర్తలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు వంశీధర్ రెడ్డి, మన్నేటి వెంకటరెడ్డి, కదిరి రంగారావు, వెంకటస్వామి నాయుడు, గోపాల్ రెడ్డి, సింగారు రమణయ్య, శరత్ బాబు, అర్జున్ రెడ్డి పాల్గొన్నారు.

మద్దూరుకు 'వంటేరు' పరామర్శ




ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ 5వ వార్డు టిడిపి నాయకుడు మద్దూరు వెంకట శేషయ్య అనారోగ్యంతో ఇబ్బందిపడి విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో సోమవారం మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి, కావలి నియోజకవర్గ టిడిపి నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వీరితోపాటు 5వ వార్డు పార్టీ ఇన్‌ఛార్జి, చిలకపాటి శ్రీనివాసులు, టిడిపి నాయకులు మేడికొండ సుకుమార్, కాకు మధుసూదన్, ధన్యాసి మనోజ్, జనిగర్ల మనోహర్, మద్దూరు వెంకటకృష్ణ, చల్లా అఖిల్ తదితరులున్నారు.

ఇఫ్తార్ విందు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును అందజేశారు. పట్టణంలోని రహమతీయ మసీదులోని 230 మంది ముస్లింలకు ఇఫ్తార్ విందును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఎంతో భక్తితో ఉపవాస దీక్షలను చేస్తుంటారని, ఉపవాస దీక్షలు ఉన్న వారికి ఇలా ఇఫ్తార్ విందును అందజేయడం ఆనందంగా ఉందన్నారు. మిగిలిన ఉపవాస దీక్షలను కూడా ముస్లిం సోదరులు ఇదే విధంగా పూర్తి చేసి రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వారివెంట మైనారిటీ మత పెద్దలు ఉన్నారు.

వైసిపిలో చేరికలు



ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని 1వ వార్డుకు చెందిన టిడిపి నాయకులు బుట్టి పేరయ్య, ప్రవీణ్, జాషువా, నవీన్, నాని, మాల కొండయ్య, మహిళలు వైసిపిలో చేరారు. 1వ వార్డు ఇన్‌ఛార్జ్ పోతన బోయిన వేణు, పులి చక్రపాణి ఆధ్వర్యంలో కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సమక్షంలో వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. జగనన్న ప్రభుత్వంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు ఇస్తున్న ప్రాధాన్యత తమను ఆకర్షించిందని బుట్టి పేరయ్య తెలిపారు. టిడిపిలో పనిచేసే వారికి గుర్తింపు లేదని అక్కడంతా కూటములు పెత్తందారులదే హవా నడుస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరు సమీపంలోని ఏర్పేడు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. రోడ్డుపై నడిచి వెళుతున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కడప జిల్లా కాజీపేటకు చెందిన వలస కూలి సురేష్ (28)గా గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల వివరాలను అడిగి తెలుసుకుని కేసు దర్యాప్తు చేపట్టారు.

743 పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 827పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకురాగా వీటిలో 743పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారనివేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.230 కాగా కనిష్ఠ ధర రూ.220, సగటు ధర రూ.228.70నమోదు కాగా, వేలంలో 16మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని రాజుపాలెం గ్రామంలో వెలసివున్న శ్రీదేవి భూదేవి సమేతా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన పున: నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమాన్ని సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి కలశ స్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పోలింగ్ కేంద్రాల్లో పక్కా ఏర్పాట్లు

ప్రజాశక్తి-కావలి

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం కావలి పట్టణంలోని పాతవూరులోని మున్సిపల్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను కావలి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శీనానాయక్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లందరూ ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు పక్కాగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే చేపడుతున్నట్లు తెలిపారు. ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలున్న ప్రదేశంలో ఓటరు సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓటరు తమ ఓటుహక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సహాయక కేంద్రం ద్వారా ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకుని, ఆ పోలింగ్ కేంద్రానికి సులువుగా వెళ్లి ఓటు వేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. దాంతో ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులపై దృష్టి సారించామని, వేసవికాలం దృష్ట్యా ఎండ, వడగాలుల నుంచి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా టెంట్లు ఏర్పాటు చేయడం, తాగునీరు అందుబాటులో ఉంచడం వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రతీకేంద్రంలో వికలాంగుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ర్యాంపుల ఏర్పాటు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం బిఎల్‌ఒల వద్ద ఓటరు జాబితాలను కలెక్టర్ పరిశీలించి, వికలాంగులు, వృద్ధుల ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

కంట్రోల్ రూమ్‌లో కలెక్టర్ పరిశీలన

2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కావలి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్ పరిశీలించారు. సివిజిల్, 1950 కాల్ సెంటర్లకు వస్తున్న ఫిర్యాదులపై ఆరాతీసి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, ఎఫ్‌ఎస్‌టి, విఎస్‌టి, వివిటి, ఎస్‌ఎస్‌టి బృందాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌వెంట ఆర్‌డిఒ శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్, డిఇ సాయిరాం, సెక్టోరల్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, బి.ఎల్.ఒ.లు ఉన్నారు.

చింతలపాలెంలో విజయసంకల్పయాత్ర

ప్రజాశక్తి-జలదంకి



మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

మండలంలోని చింతలపాలెం, రామవరప్పాడు గ్రామాలలో వైసిపి నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సోమవారం వైసిపి విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. వైసిపి ఎంపి అభ్యర్థిగా విజయ సాయిరెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఏ అభ్యర్థిగా తాను ఎన్నికల పోటీలో నిలిచామని అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పార్టీలతో ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు అందజేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత అందరిపై ఉందని, జగనన్న ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. వారంలో ఐదు రోజులు విజయసాయిరెడ్డి ప్రజల మధ్యనే ఉంటారని, అలాంటి ఎంపిని గెలిపించుకుంటే నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలతో పాటు ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గంలో ఎంఎల్ఏగా తాను నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గం సంబంధించి ఒక పరిశ్రమను నెలకొల్పాలనే విషయంపై ఆత్మకూరు ఎంఎల్ఏ అభ్యర్థి విక్రమ్‌రెడ్డి, తాను మాట్లాడుకున్నామని, ఎన్నికల్లో విజయం సాధించి పార్టీ అధికారంలోకి రావడంతోనే నిరుద్యోగ యువతకు ఆసరాగా ఉండే విధంగా పరిశ్రమను నెలకొల్పుతామని ప్రజలకు విన్నవించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివలీలమ్మ, చింతలపాలెం వైస్ సర్పంచ్ గుమ్మలంపాటి సుబ్బారావు, యువనేత కళ్యాణ్, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్మోహన్ రెడ్డి, తిప్పారెడ్డి ఇంద్రమ్మ, గండు వెంకారెడ్డి, గండు కృష్ణారెడ్డి, దేవరపల్లి దేవరపల్లి రఘురామిరెడ్డి, ఒంటేరు రామచంద్రారెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, వాకా మహదేవరెడ్డి, కాకాని మహాదేవయ్య, మార్పుడి మాల్యాద్రి, మిరియం సురేష్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గంలో మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మార్చి 28 నుంచి చెన్నాయిపాలెం పంచాయతీలోని నందిమ్మపురం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎంఎల్ఎ నివాసంలో సోమవారం ఎన్నికల ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి మాట్లాడుతూ 28వ తేదీ ఉదయం 9 గంటలకు చెన్నాయిపాలెం పంచాయతీ నందిమపురం నుంచి ఎన్నికల ప్రచార కార్యక్రమం మొదలు పెడుతున్నామని తెలిపారు. ఎప్పటినుంచో ఆనవాయితీగా వస్తున్న ప్రచార కార్యక్రమం నందిమ్మపురం నుంచి ప్రారంభించడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు వైఎస్‌ఆర్ అభిమానులు విచ్చేసి, ఆశీర్వదించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఆత్మకూరువాసి మృతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

బతుకుదెరువు కోసం హైదరాబాదుకు వెళ్లిన ఓ యువకుడు శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందడంతో ఆత్మకూరు మండలం బోయల చిరివెళ్లలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల మేరకు.. బోయలచిరివెళ్లకు చెందిన రావూరు బ్రహ్మారెడ్డి కుమారుడు విజయ్‌కుమార్ రెడ్డి(25) హైదరాబాద్‌లో ర్యాపిడో బైక్ ట్యాక్సీ కెప్టెన్‌గా పని చేస్తున్నాడు. శనివారం అర్ధరాత్రి ఓ ప్రయాణికున్ని తన బైక్ పై ఎక్కించుకొని హైదరాబాద్ శివారు ప్రాంతంలో వెళ్తుండగా ఎదురుగా సిమెంట్ ట్యాంకర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో విజయ్‌కుమార్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుకనున్న ప్రయాణికుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించి బంధువులకు అప్పగించారు. బతుకుదెరువు కోసం వెళ్లిన విజయ్‌కుమార్ రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

సోమశిల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-అనంతసాగరం

ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి మెజార్టీపై సోమశిలలో ప్రత్యేక దృష్టి సారించినట్లు మాజీ ఎంపిటిసి, టిడిపి సీనియర్ నాయకులు యోగు పెంచలయ్య అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఆనం సోమశిల అభివృద్ధికి కృషి చేశారన్నారు. గత సంవత్సరాల నుంచి గ్రామంలో అభివృద్ధి కుంటుబడిందన్నారు. అభివృద్ధి చేసే ఆనంను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గువ్వల పెంచలయ్య, కటారి నారాయణ, ముక్కు పుల్లయ్య, రహమతుల్లా, ముక్కు నాగరత్నం, పార్థసారథి నాయుడు, పొంగూరు మురళి, చంటి, జె నారాయణ, పోకల శ్రీనివాసులు రెడ్డి, అబ్దుల్ రహమాన్, ఉదయగిరి శ్రీకాంత్, పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ కూటమికి అభినందనలు

ప్రజాశక్తి-కావలి

మతోన్మాద సిద్ధాంతాన్ని తిరస్కరించి, ఢిల్లీ జెఎన్‌యులో జయకేతనం ఎగరేసిన ఎస్‌ఎఫ్‌ఐ కూటమికి విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు, సామాజిక మహిళా కార్యకర్త చాకలకొండ శారద ప్రకటనలో జేజేలు, అభినందనలు తెలియ జేశారు. కొంతమంది యువకులు ముందుతరం దూతలు, అని ప్రవచించిన, మహాకవి శ్రీశ్రీ గమాటలు నిజం చేస్తూ, ప్రతిష్టాత్మక జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్.ఎఫ్.ఐ. కూటమి మతతత్వ బిజెపి అనుబంధ ఎబివిపి కూటమిని ఓడించడమే గాక " మట్టిగరిపించడం "40 కౌన్సిలర్లలో 30 స్థానాలను కైవసం చేసుకుని సెంట్రల్ ప్యానెల్ క్లీన్ స్వీప్ చేయడం "ప్రజా స్వామ్య - ప్రజాతంత్ర వాదులకు హర్షణీయ మైందన్నారు. అధికారులతో కుమ్మక్కైన ఎబివిపి విధ్వంసకర ప్రయత్నాలను ఎస్‌ఎఫ్‌ఐ కూటమి సమర్థ వంతంగా ఎదుర్కొని ఘనవిజయం సాధించి చూపడం, "ప్రజలంతా ఏకమైతే ఎదురులేదు - తిరుగులేదు" అని దేశంలో జరగనున్న 2024 సాధారణ ఎన్నికల ఫలితాలు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని గెలిపించేందుకు దేశ ఓటర్లకు ఐక్యతా మార్గాన్ని సూచించినట్లైంద న్నారు. కాబట్టి ఈ సాధారణ ఎన్నికల్లో రాజ్యాం గాన్ని - ప్రజాస్వామ్యాన్ని కించపరిచే విధానా లను బలవంతంగా రుద్దుతూ, బలప్రయోగం ద్వారా అభాండాలు నెత్తినేసి, ముఖ్య ప్రతిపక్ష నేతలను నిర్బంధిస్తూ, నియంతృత్వ ధోరణిలో దేశ మేలుతున్న మతతత్వ పార్టీని, దాంతో చేతులు కలిపిన పార్టీలను జెఎన్‌యులో ఎస్‌ఎఫ్‌ఐ విజ యాన్ని స్ఫూర్తిగా తీసుకుని మట్టిగరిపించేలా ఓటర్లకు అవగాహన కల్పించి ప్రజాతంత్ర వాదు లు, విద్యార్థి - యువజన సంఘాలు, వామపక్ష పార్టీలు ఏకం కావాలన్నారు. నిర్దిష్ట ప్రణాళికతో కార్యాచరణ చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్య వైశ్యుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కావలి

ఆర్యవైశ్యులను అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని బృందావనం కాలనీ కల్యాణ మండపంలో ఆదివారం రాత్రి ఆర్యవైశ్యులతో కావ్య క్రిష్ణారెడ్డి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్యులకు ఎన్నో బెదిరింపులు, అధికార పార్టీ నుండి వచ్చినా వాటిని లెక్క చేయకుండా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు తమను తాము పరిచయం చేసుకుంటూ తమ కష్టాలను, బాధలను క్రిష్ణారెడ్డితో పంచుకున్నారు. వ్యాపార పరంగా వారు పడ్డ ఇబ్బందులు, అధికారుల వేధింపులు తెలిపారు. అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యాపారస్తులకు అన్ని విధాలుగా అండగా నిలబడతానన్నారు. వాసవి మాత గురించి వివరించి ఆర్యవైశ్యులను ఆశ్చర్యపరిచారు. అనేక రకమైన వ్యాపారాలు నిర్వహిస్తూ వేలాదిమందికి ఉపాధి కల్పిస్తూ వైశ్యులు పట్టణాభివృద్ధిలో ప్రముఖపాత్ర పోషిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య ప్రముఖులు టంగుటూరి రామకృష్ణ, కందుకూరి వెంకట సత్యనారాయణ, డాక్టర్ రామస్వామి, బచ్చు వీరాస్వామి, జ్వాలా సుబ్రహ్మణ్యం, తటవర్తి రమేష్, తిరువీధి ప్రసాద్, ఒలేటి నాగేశ్వరరావు, సి.వి.సి. సత్యం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, పెద్ద ఎత్తున వైశ్య ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కావ్య క్రిష్ణారెడ్డి

కుట్టుమిషన్ అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వెంగళరావు నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో దివ్యాంగురాలైన సృజనకు స్వయం ఉపాధిని నిమిత్తం ప్రముఖ వ్యాపారవేత్త రోటరీ క్లబ్ సభ్యులు బచ్చు వీరాస్వామి సహకారంతో సోమవారం కుట్టు మిషన్ని అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎం.అజిత్ బాబు, షేక్.ఖాదర్‌భాషా, ఎం.చంద్ర శేఖర్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు అజిత్ బాబు మాట్లాడుతూ బచ్చు.వీరస్వామి గతంలో సంయుక్త సేవాసంస్థ ద్వారా అనేకమంది మహిళలకు ఉచితంగా మగ్గం, కుట్టు శిక్షణా తరగతులు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు వీరాస్వామికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. దివ్యాంగురాలు సృజన మాట్లాడుతూ తనకు సంయుక్త సేవాసంస్థ ద్వారా ఉచితంగా కుట్టు శిక్షణ, మగ్గం వర్క్ నేర్పించడమే కాకుండా నేడు తనకు స్వయం ఉపాధి కోసం కుట్టుమిషన్ అందజేసిన వీరాస్వామికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.



కుట్టుమిషన్ అందజేస్తున్న సంస్థ సభ్యులు



హెచ్‌ఎం ప్రసాద్‌కు సత్కారం

ప్రజాశక్తి-బిట్రగుంట

కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా డాక్టర్ ఆనంద్ కుమార్ సహకారంతో అపద్బాంధవ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ సమక్షంలో 3 రోజులపాటు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఆయన చేసిన సేవా గుణం, సేవా దృక్పథం, ఆయన చేసిన సేవలు గుర్తించి అపద్బాంధవ సేవాట్రస్ట్ చైర్మన్ దామ మధుసూదనరావు, పి.ఎం.పి. వైద్యులు పి.వి.రవణయ్య, మస్తానయ్య, దయాకర్ అందరూ కలిసి సోమవారం హెచ్‌ఎం ప్రసాద్‌ను దుస్సాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆపద్బాంధవ సేవ ట్రస్ట్ సభ్యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ వైద్యశాలలో అన్నదానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో కంచి పరమేశ్వర రెడ్డి ఏర్పాటు చేస్తున్న నిత్యం అన్నదాన కార్యక్రమంలో సోమవారం ఎపియుఎస్ టీచర్ సంఘం వారు వచ్చి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన "హోలీ" పండుగ సందర్భంగా ఈ సేవా కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టమన్నారు. "మానవసేవయే -మాధవ సేవగా" భావించే ఒక జాతీయవాద ఉపాధ్యాయ సంఘంగా ఇది తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. వారికి నిత్య అన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.



ఆర్యవైశ్యులకు ధన్యవాదాలు

ప్రజాశక్తి-కావలి

కావలి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డితో ఆర్యవైశ్యుల పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆర్యవైశ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కావలి ఆర్యవైశ్యులు తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో కుట్రలు కుతంత్రాలు పన్ని పరిచయ వేదిక కార్యక్రమాన్ని భగ్నం చేయాలని వైసిపిలోని పలువురు చూశారని, అయినా విజ్ఞత కలిగిన ఆర్యవైశ్యులు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మనందరం కలిసికట్టుగా కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించుకొని సమస్యలను పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు.

మూడేళ్లలో సోమశిల జలాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

రానున్న మూడేళ్ల కాలంలో మర్రిపాడు మండలానికి సోమశిల జలాలను అందజేస్తామని మాజీఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని కంపసముద్రం గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సేవలందిస్తున్నారన్నారు. దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి చిరకాల స్వప్నం హైలెవెల్ కెనాల్ పూర్తి చేసి మండలానికి అంకితం చేస్తామన్నారు.

వచ్చే మూడేళ్లలో మండలానికి సోమశిల హైలెవెల్ కెనాల్ ద్వారా నీరు అందించి మెట్ట భూములను సాగు భూములుగా చేసి ప్రతి ఎకరాకు నీరు అందిస్తామన్నారు. మేకపాటి విక్రమ్‌రెడ్డిని మరొకసారి ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో విజయం కోసం పాటుపడాలని ఆయన ప్రజలను కోరారు. తాలూకాలోని ప్రతి గడప తొక్కి ప్రజల మనసులు గెలుచుకున్న యువ నాయకుడు మేకపాటి విక్రమ్ రెడ్డి అని తెలిపారు. మండల అభివృద్ధికి ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ సుబ్బిరెడ్డి, స్థానిక సర్పంచ్ గుండుబోయిన పెద్ద వెంగయ్య, బూదవాడ సుబ్బారెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణప్రసాద్ రెడ్డి, తదితరులున్నారు.

చంద్రబాబు పర్యటనపై చర్చలు

ప్రజాశక్తి-ఉదయగిరి

29వ తేదీన మంత్రి నారా చంద్రబాబునాయుడు వింజమూరు పర్యటనపై ఎంపి అభ్యర్థి ప్రభాకర్ రెడ్డితో ఉదయగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు చర్చలు చేపట్టారు. సోమవారం నెల్లూరు పట్టణంలోని విపిఆర్ స్వగృహంలో పార్లమెంట్ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మాజీ జెడ్‌పి చైర్మన్ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.చెంచల బాబు యాదవ్, మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, ఎల్ సి రమణారెడ్డి, మహేష్ యాదవ్‌లు కలిసి 29న నియోజకవర్గంలోని వింజమూరులో టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన గురించి చర్చించి అనంతరం పార్టీ గెలుపు కోసం పని చేసేందుకు నియోజకవర్గంలో టిడిపికి భారీ మెజారిటీ వచ్చేలా చేయడానికి సుదీర్ఘ చర్చ చేశారు.



వేమిరెడ్డితో మాట్లాడుతున్న టిడిపి నాయకులు



రంజాన్ తోఫా అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని అగ్రహారం గ్రామంలో వైసిపి నాయకులు అక్కులరెడ్డి భాస్కర్ రెడ్డి, అక్కులరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు .అలాగే రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా అగ్రహారం వైసిపి సీనియర్ నాయకులు అక్కులరెడ్డి రమణారెడ్డి చేతులమీదుగా గ్రామంలోని ముస్లిం సోదరులందరికీ రంజాన్ తోఫా అందించారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు అవకాశం రావడం ప్రజాసేవకు తమవంతు సేవ చేసేందుకు మేకపాటి వారి ప్రోత్సాహం అభినందనీయమన్నారు. మరెన్నో ప్రజా సేవ కార్యక్రమాలు చేసేందుకు తాము ఎల్లవేళలా సిద్ధమేనన్నారు. కార్యక్రమంలో అక్కల రెడ్డి రమణారెడ్డి, ఎంపిటిసి అక్కులరెడ్డి కొండారెడ్డి, భయ్యా వినయ్, కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి



టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ అధ్యక్షతన 32వ వార్డు ఇన్‌ఛార్జి పల్లపు కుమార్ సమక్షంలో దివంగత మాజీ కౌన్సిలర్ మల్లి ఆంజనేయులు కుమారుడు మల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం వారి కుటుంబ సభ్యులు, అనుచరులు పెద్ద ఎత్తున వైసిపి నుండి టిడిపిలో చేరారు. బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పసుపులేటి అనుచరులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. గుంజి ఏడుకొండలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వారి అనుచరులు, కుటుంబ సభ్యులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. షేక్ హుస్సేన్, షేక్ రషీద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. కావలి పట్టణంలోని 32వ వార్డులో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి అందరిని తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటేశ్వర్లు, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబూరావు, మాజీ కౌన్సిలర్ కమర్ బాబు, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పెగళ్లపాడు గ్రామంలో టిడిపి నాయకులు శాఖమూరి నారాయణ ఆధ్వర్యంలో 50కుటుంబాలు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి టిడిపిలో చేరారు. వీరందరికీ మాజీ మంత్రి, ఆత్మకూరు టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారివెంట చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.



జోరందుకున్న ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు రూరల్ పరిధిలో టిడిపి నేతలు ప్రచారం జోరు అందుకుంది. ఇంటింటికి తిరిగి టిడిపి మేనిఫెస్టోను వివరిస్తూ.. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డినీ గెలిపించాలని అభ్యర్థించారు. ఇప్పటికే నియోజకవర్గమంతా చుట్టి,రెండో విడతగా మళ్లీ ప్రచారంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవి ఇంటింటి ప్రచారం కొత్త వెల్లంటి గ్రామంలో సోమవారం చేపట్టారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని పెద్దిరెడ్డిపల్లి బస్టాండ్ సెంటర్లో తన తండ్రి దగ్గుపాటి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థంగా దగ్గుపాటి రవి సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాల దృష్ట్యా ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారనే దృక్పథంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. తొలుత మజ్జిగతో ప్రారంభించి అక్కడికి వచ్చిన వారందరికీ తన చేతుల మీదుగా మజ్జిగను అందజేశారు. ఈ చలివేంద్రం వేసవికాలం అంతా కొనసాగిస్తామన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-జలదంకి: మండలంలోని అన్నవరం గ్రామంలో టిడిపికి షాక్ తగిలింది. సోమవారం నియోజకవర్గం వైసిపి ఆఫీసు దుత్తలూరులో ఉదయగిరి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆద్వర్యంలో జలదంకి మండలం అన్నవరం గ్రామానికి చెందిన పలువురికి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి ఉదయగిరి నియోజకవర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న రోజుల్లో పార్టీ లో చేరిన వారికీ తగిన ప్రాదాన్యత కల్పిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మండలం అధ్యక్షులు పాలవల్లి మాలకొండారెడ్డి, మన్మధ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సంగం: సంగంలోని శ్రీ బాల చౌడేశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో శ్రీ రమాదేవి సమేతా సత్యనారాయణ స్వామి సామూహిక వ్రత పూజలు వైభవంగా నిర్వహించారు. అర్చకులు స్వామివారిని పరిమళ పుష్పాలతో అలంకరించి మండపంపై కొలువుంచి పూజలు నిర్వహించారు. ఈ వ్రతంలో అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని భక్తి శ్రద్ధలతో వ్రతం నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఎస్ఐ జంపాని కుమార్ సూచించారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని సోమ వారం మండలంలోని కోడూరు పరిసర ప్రాంతాల్లో పోలీస్ సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్ఐ జంపాని కుమార్ మాట్లాడుతూ రాబోవు ఎన్ని కల్లో ప్రతి ఓటరూ తమ ఓటుని సద్వినియోగం చేసుకునేందుకు ఎలాంటి ఆటంకం కలగకుండా తాము అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటర్లు ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గ దర్శకాలను తప్ప కుండా



కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

పాటించాలని సూచించారు. పోలింగ్ సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతేకా కుండా ఓటర్లు ప్రలోభాలకు లోనుకాకుండా బందోబస్తు నిర్వహిస్తామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోనేందు కోసమే ఈ ఫ్లాగ్ మార్చ్?ను నిర్వ హించినట్లు పేర్కొన్నారు. రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడినట్లు సమాచారం అందితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగిం చుకునేలా పోలీసులు తామున్నామంటూ సాయుధ బలగాల సహాయంతో ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించామని తెలిపారు.

సరిహద్దు వద్ద వాహనాల తనిఖీలు


ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సమీపంలోని నెల్లూరు, ప్రకాశం జిల్లాల సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును సోమవారం కావలి డిఎస్‌పి వెంకటరమణ తనిఖీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్‌లో రికార్డులను పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెక్‌పోస్ట్‌లో పనిచేసే సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉదయగిరి సిఐ గిరిబాబు, ఎస్ఐ కె.తిరుపతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

కరపత్రాలు పంపిణీ



కరపత్రాలు పంపిణీచేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు మండల టిడిపి, జనసేన ఆధ్వర్యంలో అల్లూరు పేట పోలేరమ్మ దేవస్థానం నుంచి ప్రారంభించి అల్లూరు వడ్డీపాలెం, శివాలయం వీధి, అల్లూరు పేట నందు విస్తృతంగా ప్రచారం నిర్వహించి, కరపత్రాలు పంచారు. నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు బీద గిరిధర్ ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీని ఆశీర్వాదించాలని అభ్యర్థించారు. కార్యక్రమానికి అల్లూరు క్లస్టర్ ఇన్‌ఛార్జి పలగాటి శ్రీనివాసులు రెడ్డి, మేడ కృష్ణారెడ్డి, మేడ శ్రీనివాసులు రెడ్డి, అల్లూరు టౌన్ అధ్యక్షులు రామిశెట్టి కృష్ణచైతన్య, మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరగల రమణయ్య, జనసేన అధ్యక్షులు కార్తీక్ శర్మ, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పున్నూరులో ప్రచారం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్ పున్నూరు గ్రామంలో వైసిపి ప్రచారం మొదలుపెట్టారు. సోమవారం పొన్నూరు మూలపాడు గ్రామాలలో వైసిపి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ వందశాతం నెరవేర్చిన ఏకైక ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కాటంరెడ్డితో విజయసాయిరెడ్డి భేటి

ప్రజాశక్తి-అల్లూరు: కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి భేటి దాదాపు చర్చలు జరిపారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులతో కూడా విజయసా యిరెడ్డి మంతనాలు జరిపారు. ఈ విషయం పై విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలతో చర్చించి రెండు రోజులలో ప్రకటిస్తాన న్నారు. కార్యక్రమంలో బాలకృష్ణ రాజు, జిలాని, ఆంజనేయులు, కాపులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి నారాయణ

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

క్రైస్తవులకు ప్రత్యేక పథకాలు అందజేసి అన్నీరంగాల్లో ప్రాధాన్యతను ఇచ్చిన ఘనత టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మాజీ మంత్రి, నెల్లూరు నగర టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని గోమతినగర్ క్యాంప్ కార్యాలయంలో టిడిపి శ్రేణులు, క్రైస్తవ సంఘం నేతలతో కలిసి శుక్రవారం ఆయన సూపర్ సిక్స్ పథకాల పోస్టర్స్‌ను విడుదల చేశారు. అనంతరం క్రిస్టియన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్వామి దాసుతో పాటు పలువురు క్రైస్తవ సోదరులంతా కలిసి నారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 277 క్రైస్తవ ప్రార్థనమందిరాలకు 45 కోట్ల రూపాయలు ఇచ్చారన్నారు. విదేశీ విద్య కింద 68 మంది క్రైస్తవ విద్యార్థులకు ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయలు ఇచ్చి ఉన్నత విద్యను చంద్రబాబు ప్రోత్సహించారన్నారు.



సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం

వెంకటాచలంలో హోలీ సంబరాలు

ప్రజాశక్తి-వెంకటాచలం

మండల కేంద్రంలోని రాదే రాదే కష్ణ మందిరంలో హోలీ పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. రాధాకృష్ణ వేషధారణలతో పిల్లలను కూర్చోబెట్టి పూలతో హోలీ సంబరాలు జరుపుకున్నారు. పూలతో జరుపుకున్న ఈ సంబరాలు ఎంతో ఆకర్షించాయి, నాట్యాలు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు. పెద్ద సంఖ్యలో పిల్లలు, పెద్దలు, భక్తులు తరలొచ్చి సంబరాల్లో పాల్గొని ఆనందించారు. కార్యక్రమంలో మనోజ్ కుమార్, హరిబాబు, రమేష్ బాబు, పుత్తూరు వెంకటరత్నం, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాష్ట్రంలో టిడిపి బలంగా ఉందని... ప్రజలు ఉమ్మడి కూటమికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, కొత్తూరు వడ్డిపాలెంకు చెందిన వల్లెపు రమేష్, మల్లి సుధ వారి మిత్రబృందం సోమవారం నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు రూరల్ తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి వారికి తోడుగా ఉంటానన్నారు.